


# బీఆర్ఎస్ పోరుబాట



- గడపగడప కు బాకీకార్డు ఉద్యమం
- ఆరు గ్యారంటీల అమలుపై నిలదీత
- బాకీ కార్డు పంపిణీపై స్పందన అదుర్స్
- ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన వైనం
- ఆగమాగం అవుతోన్న అధికార హస్తం పార్టీ

**మెదక్ ప్రతినిధి: (సిరి న్యూస్):** ఆరు గ్యారంటీల పేరిట 4వందలకు పైగా హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ పీసీసీ నాయ కత్వం డిక్లరేషన్ల పేరుతో ఇబ్బడిముబ్బడిగా హామీలను వెదజ ల్లారు. ఇప్పటి వరకు ఏ డిక్లరేషన్ను కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేరు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ను ప్రకటించింది. అందులో పదుల సంఖ్యలో హామీలున్నాయి. కేవలం 42శాతం బీసీ రిజర్వేషన్ పేరుతో పబ్బం గడుపుతూ కాలం వెళ్లదీస్తోంది. ఇచ్చిన హామీ మేరకు చట్టబద్ధంగా, రాజ్యాంగ సూత్రాల ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిం చేందుకు కాంగ్రెస్ సర్కారు ప్రయత్నాలు చేయడం లేదు. అందులో భాగంగానే ఉన్నత న్యాయస్థానాల్లో కేసు విచారణ సాగుతోంది. బారీ కార్డులను బీఆర్ఎస్ పార్టీ అద్భుతంగా రూపొందించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కులంకషంగా వివరాలను పొందుప చ్చింది. ఆ హామీల సంగతేంది అంటూ బాకీ కార్డుల్లో ప్రశ్నించింది. వాటిని జనాల చేతికి అందించి చైతన్యపడుస్తోంది. రూ.2 లక్షల రుణమాఫీని అరకా రగా అమలు చేయడంతో మొదలు పెడితే వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులు, వితంతవులు, గీత, చేనేత కార్మికులకు రూ.4వేలకు పింఛన్ పెంపును అందులో ప్రస్తావించారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయంపై బాకీ కార్డును రూపొందించి అందిస్తున్నారు. రైతులకు ప్రధానంగా రూ.15వేలు ఎకరాకు పెట్టుబడి సాయంపై నిలదీస్తున్నారు. ఫలక్షల ఉద్యోగాల భర్తీలో నిరుద్యోగులను మోసం చేయడంపైనా బీఆర్ఎస్ ఎలుగిత్తి చాటుతోంది. మైనార్టీ డిక్లరేషన్ అమలు కాకపోవడంపైనా ముస్లిం ప్రజలకు జరుగుతోన్న అన్యాయంపైనా బాకీ కార్డు ముద్రించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం హామీని నిలబెట్టుకోవాలంటూ టీఆర్ఎస్ బాకీ కార్డును విస్తృతంగా పంపిణీ చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన బాకీ కార్డు ఉద్యమానికి సర్వత్రా మద్దతు లభిస్తోంది. మెదక్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు పద్మా దేవేందర్ రెడ్డి, పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు బాకీ కార్డులు పంపిణి చేసి అవగాహన కల్పిస్తున్నారు.నర్సాపూర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మా రెడ్డి సైతం బాకీ కార్డు ఉద్యమాన్ని విస్తృతం చేస్తున్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయిల్లో బాకీ కార్డులను పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు గులాబీ నేతలు సమాయత్తం అవుతున్నారు. అధిష్టానం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు కార్యక మాలను రూపకల్పన చేస్తున్నారు. బాకీ కార్డులను సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. భౌతికంగా ప్రజలను కలిసి చేతికి బాకీ కార్డులను అందివ్వడంతో పాటుగా వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్ ట్రాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్లలోనూ బాకీ కార్డులను పెద్ద ఎత్తున ప్రచారం చేసేం దు కు గులాబీ శ్రేణులు సంసిద్ధులయ్యారు. ప్రతి ఒక్కడూ బాకీ కార్డులను వాట్సప్ స్టేటస్ లలో పెట్టు కుని ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ గురిపెట్టి బాకీ కార్డుల దెబ్బకు అధికార కాంగ్రెస్ పార్టీ కంగు తినాల్సి వస్తోంది. బాకీ కార్డులతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విషయం తెలుస్తుం డటంతో అధికార పార్టీ నేతలంతా కంగుతింటు న్నారు. నిత్యం రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ తో పబ్బం గడుపుతోన్న కాంగ్రెస్ పార్టీకి గులాబీ పార్టీ చేపట్టిన బాకీ కా ర్డు ఓ విధంగా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నట్లుగా ఉందంటూ ప్రజలంతా గుసగుసలాడుతున్నారు.

### కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిసున్నాం
### –పద్మా దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమయం ఇచ్చాం. ఇంకా ఊరుకునే ప్రసక్తేలేదు. ఉద్యమంలోంచి పుట్టిన బిఆర్ఎస్ బిడ్డలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటాం.



### ఆరు గ్యారెంటీలు అమలయ్యేవరకు వదిలిపెట్టం
### –కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బిఆర్ఎస్ ఇంచార్జీ మెదక్

అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420హామీలు అమలుచేసే వరకు వదిలిపెట్టం. ప్రభుత్వానికి 20నెలలకు పైగా సమయం ఇచ్చాం. నెరవేరుస్తారని ప్రజలు ఆశపడ్డారు. వారి ఆశలన్నీ రేవంత్ సర్కార్ అడియాశలు చేసింది. ప్రజల పక్షాన పోరాటం చేస్తాం







### కాంగ్రెస్ పాలన అటర్ ప్లాప్
### పట్లోళ్ల శశిధర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే

22నెలల కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్. ఆచరణలో సాధ్యం కానీ హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను పూర్తిగా విస్మరిస్తోంది. ఇచ్చిన హామీలు నెరవేర్చవరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తూనే ఉంటాం.ఉద్యమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నిలదీసేందుకు ప్రజలు రెడీ గా ఉన్నారు. అందుకే ఎన్నికలకు వెళ్లేందుకు బయపడుతున్నారు.



### కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది
### మాజీఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

ఎన్నికల సమయంలో ప్రజలకు అమలుకాని హామీలిచ్చి మోసం చేసింది. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను బురిడీ కొట్టించింది. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైంది. 22నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ తీవ్ర వ్యతిరేకతను తెచ్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది ఆర్భాటం తప్ప ఆచరణలో చేసింది ఏమి లేదు. ఇచ్చిన హామీల్లో ఒక్కడికూడా పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వినెరవేర్చి వరకు విఆర్ఎస్ పోరాటం చేస్తుంది బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది

